## ఓటుహక్కు ప్రజాస్వామ్యానికి పునాది

-ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్




2 లో




# మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం | 17 | ఆగస్టు | 2023 | పేజీలు : 9


# టికెట్ల లొల్లి

-అధికార విపక్షాల్లోనూ తీవ్ర పోటీ

-చివరకు దక్కేదెవరికో...

-అధిష్టానం ఆశీర్వాదం కోసం ఆరాటం

**సిద్దిపేట, ఆగస్టు 16 మనం న్యూస్ ప్రతినిధి: ఎన్నికల సమయం ముంచుకొస్తున్న వేళ అధికార విపక్ష పార్టీలో టికెట్ల వేట ఊపందుకుంది. ఒక వైపు అధికార పార్టీ మరోవైపు ప్రతిపక్ష పార్టీల నాయకులు అధిష్టానం ప్రసన్నం కోసం మకాం హైదరాబాద్‌కు మార్చారు. గత ఎన్నికల్లో కేవలం విపక్షాల్లో మాత్రమే టికెట్ల కోసం పోటీ ఉండగా ఈసారి అధికార బిఆర్ఎస్ పార్టీలోనూ పోటీ చేసేందుకు టికెట్ల కోసం పోరు తప్పడం లేదు.** సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాలతో పాటు పలు గ్రామాలు కలిగి ఉన్న జనగామ నియోజకవర్గ టికెట్ కోసం ఇప్పటి వరకు స్పష్టత రాలేదు. ఒక్క సిద్దిపేట నియోజకవర్గం నుండి రాబోయే ఎన్నికల్లో మళ్లీ హరీష్‌రావే పోటీ చేస్తాడనే స్పష్టత మాత్రమే రాగా చివరకు గజ్వేల్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేసీఆర్ కూడా అదే స్థానం నుండి పోటీ చేస్తారా, లేదంటే మరొకరికి అవకాశం ఇస్తారా అనే చర్చ మొదలైంది. మరో వైపు మెదక్ పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతున్న కొత్త ప్రభాకర్‌రెడ్డియే దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయమని గత కొద్ది రోజుల వరకు పేరు బలంగా వినిపించగా ఈ మధ్య కాలంలో దివంగత శాసనసభ్యులు సోలిపేట కుటుంబం సైతం మరో మారు అవకాశం ఇవ్వాలని తమ అనుచరులు, సన్నిహి తులతో మంతనాలు జరుపుతుండడంతో దుబ్బాక టికెట్ విషయం ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి వొడితల సతీష్‌బాబు పేరు దాదాపు ఖరారైనప్పటికీ స్పష్టత కోసం మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితే ఉంది. ఇక ఈ మధ్య జనగామ నియోజకవర్గం నుండి విజయాలు సాధిస్తూ వచ్చిన ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి టికెట్ డౌటే అన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. భూకబ్జ ఆరోపణలు, దుందుడుకు వైఖరితో ముత్తిరెడ్డి మిగతా 2లో..

## ఎంజేపి గురుకుల పాఠశాలలో వసతుల కరువు



6 లో

సౌకర్యాల లేమితో విద్యార్థుల ఇబ్బందులు

హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన బిఎస్పీ నాయకులు

## నవజాత శిశువు మృతి

- నిరీక్షణే శిశువు మృతికి కారణం..?
- సంబంధిత వైద్యులు లేకుండానే ప్రసవం



9 లో

## నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### పోలీస్ కమీషనర్ శ్వేత



సిద్దిపేట, ఆగస్టు 16 మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి సిటి పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలోఇ 17వ తేదీ నుండి 24వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. ఏవైనా కార్యక్రమాలకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పలు అభివృద్ధి పనులకు

### కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి శంకుస్థాపన



రామచంద్రాపురం, ఆగస్టు 16 మనం న్యూస్ ప్రతినిధిః భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో సుమారు రూ. 32 లక్షలతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రహారీగోడ లేకపోవడంతో మహిళబూ భవన్, పాఠశాల విద్యార్థులకు భద్రత కరువైందని, దీన్ని గుర్తించి ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మించడం జరుగుతుందన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆమె సూచించారు. ప్రతి కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్, కాలనీ సొసైటీ అధ్యక్షులు రాజు, సర్కిల్ అధ్యక్షులు రాణి యాదవ్, శ్రీలత, స్వరూప, శ్రీదేవి, రామ్‌లక్ష్మి, జెలున్, స్వర్ణవాణి, శ్రీలక్ష్మి, విజయభారతి, దేవి, సెక్రటరీ రాములు, డైరెక్టర్లు రాధాకృష్ణ, అన్నపూర్ణమ్మ, సత్యవతి పాల్గొన్నారు.

## బీహార్ వాసికి ఆర్థిక చేయూత

### కోహెడ ఎంపీపీ కీర్తి



కోహెడ, ఆగస్టు 16,(మనం న్యూస్)ః బీహర్ రాష్ట్రం నుండి బతుకుదేరువు కోసం వచ్చిన ఓ మహిళా కోహెడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస వం పోసుకుంది. విషయం తెలుసుకున్న కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేశ్ వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బీహర్ రాష్ట్ర వాసికి ఆర్థిక సహయం అందజేసారు. బీహర్ రాష్ట్రం నుండి బతుకుదేరువు కోసం కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలో జీవనం సాగిస్తున్నదని ఎంపీపీ కీర్తి తెలిపారు. ప్రసవించిన తల్లి, బిడ్డల ఆరోగ్యాన్ని వైద్యు లను అడిగి ఆమె తెలుసుకున్నారు. తల్లి, బిడ్డలను క్షేమంగా చూడా లని ఆసుపత్రి వైద్యులకు ఆమె సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో మధుసూదన్, వైద్యురాలు నిమ్రా, ఆసుపత్రి సిబ్బంది తదితరులున్నారు.

# టికెట్ల లొల్లి

మొదటి పేజీ తరువాయి..

యాదగిరిరెడ్డి ఈసారి జనగామ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తాడా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వైపు ఆయన కూతురు యాదగిరిరెడ్డిపై భూ కబ్జా ఆరోపణలు చేస్తుండగా ఇంకోవైపు ఎమ్మెల్సీలుగా కొనసాగుతున్న పోచంపల్లి శ్రీని వాస్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు నియోజకవర్గంలో తమ అనుయాయులతో ఇప్పటికే చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. బుధవారంనాడు జనగామ నియోజకవర్గంలోని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వ్యతిరేక వర్గం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో సమావేశం కావడం చూస్తుంటే ముత్తిరెడ్డికి టికెట్ డౌటే... అన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇంకో వైపు కాంగ్రెస్, బీజేపిల నుండి పై నియోజకవర్గాల అభ్యర్థులుగా అవకాశం దక్కించుకునేందుకు ఒక్కో నియోజకవర్గం నుండి నలుగురికి పైగా అభ్యర్థులు పోటీ పడుతుండడంతో టికెట్టు ఎవరికి దక్కుతుందో ఇప్పట్లో అయితే స్పష్టత వచ్చేలా కనిపించడం లేదు. ఇప్పటి వరకు కనీస ఫలానా నియోజకవర్గం నుండి కాంగ్రెస్, బీజేపి పార్టీ నుండి ఇతను పోటీ చేయవచ్చు, ఖచ్చితంగా టికెట్ ఈయనకే దక్కుతుందన్న దమ్మున్న లీడరైతే కనిపించలేకపోవడం రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు సానుకూల అంశమే చెప్పవచ్చు. సిద్దిపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్ కోసం దరిపల్లి చంద్రం, డా. సూర్యచంద్రవర్మ, తాడూరి శ్రీనివాస్‌గౌడ్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా, బీజేపి నుండి దూది శ్రీకాంత్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ ఈ మధ్య కాలంలో గతంలో పోటీ చేసిన నాయిని నరోత్తంరెడ్డి, చొప్పదండి విద్యాసాగర్‌లు సైతం టికెట్ కోసం అధిష్టానం వద్ద అర్జీలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. దుబ్బాక కాంగ్రెస్ నుండి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పేరు దాదాపు ఖాయమైనప్పటికీ ఈ మధ్య కాలంలో కత్తి కార్తీక గౌడ్ విరివిగా ప్రయత్నిస్తుండడంతో పైగా గత ఎన్నికల్లో జాతీయ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగగా ఈసారి అవకాశం ఎవరికి దక్కుతుందో చూడాల్సిందే. ఇక దుబ్బాక బీజేపి నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రఘునందన్‌రావు పేరు ఖాయమైనప్పటికీ అతను నియోజకవర్గం మారుతాడని మొన్నటి వరకైతే పార్టీయే మారుతున్నాడంటూ ఊహాగానాలు రావడంతో అధిష్టానం నుండి ఫైనల్ లిస్ట్ వచ్చే వరకు అభ్యర్థి ఎవరనేది చెప్పడం కష్టం. ఇక హుస్నాబాద్ నియోజకవర్గం నుండి బీజేపి అభ్యర్థిగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కాంగ్రెస్ పార్టీ నుండి అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పేరు వినిపిస్తున్నప్పటికీ ఇటీవలి కాలంలో పొన్నం ప్రభాకర్ సైతం హుస్నాబాద్ నియోజకవర్గం నుండే పోటీ చేస్తాడన్న ప్రచారం సాగుతోంది. ఇక జనగామ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం వస్తుండగా బీజేపి నుండి సురేష్ గౌడ్ పేరు వినిపిస్తున్నప్పటికీ శశిధర్‌రెడ్డి, తోకల ఉమారాణి సైతం టికెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. గజ్వేల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా నర్సారెడ్డి పేరు దాదాపు ఖరారైనప్పటికీ ఈ మధ్య కాలంలో ఆయన వ్యతిరేక వర్గం లాబీయింగ్ ప్రారంభించింది. బీజేపి నుండి దారం గురువారెడ్డి టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే టికెట్ కోసం పోరు మాత్రం కాసింత గట్టిగానే షురూ అయిందని చెప్పవచ్చు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి

# దళితుల క్షీరాభిషేకం



జగదేవ్‌పూర్, ఆగస్టు 16 మనం న్యూస్ః మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో దళితులు ఏ చేతులతో సీఎం చిత్రపటానికి కలేసినారో అదే చేతులతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి దళితులు క్షీరాభిషేకం చేశారు. మండలంలోని దౌలాపూర్ గ్రామంలో దళిత బంధు అంశంపై సరైన అవగాహన లేకపోవడంతో దళితబం ధు మంజూరైన సందర్భంగా పలువురు నాయకులు తప్పుడు సమాచారం ఇవ్వడంతో కోపోద్రేకానికి గురయ్యామన్నా రు. మంగళవారం ఆకారం నర్సింలు, ముక్కెర ఇస్తారి, కేశపుర పెద్దలు సంజీవులు మాట్లాడుతూ దళితలందరం కలిసి గ్రామ సర్పంచ్ యాదలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి వైస్ ఛైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డిలు కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ దళితబంధు ప్రవేశపెట్టారన్నారు. యావత్ తెలంగాణలోనే సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేసిన రాష్ట్రమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొన్నె జయమ్మ, కొండపోచమ్మ డైరెక్టర్ గీత నాగరాజు, ఆకారం నర్సింలు, ముక్కెర రాములు, ముక్కెర అశోక్, ముక్కెర సంజీవులు, బాలరాజు, తిరుపతి, గిరి, ప్రవీణ్, బాబు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటుహక్కు ప్రజాస్వామ్యానికి పునాది

సిద్దిపేట రూరల్, ఆగస్టు 16 మనం న్యూస్ః ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గతంలోనే ఏర్పాటు చేసిన ఈవియం, వివి ప్యాట్ అవగాహన శిభిరంలో కలెక్టర్ స్వయంగా సంతకం చేసి ఈవియం మిషన్ ద్వారా ఓటు వేశారు. అనంతరం వివి ప్యాట్ స్లిప్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవియం మిషన్, వివి ప్యాట్ అవగాహన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో తెలుసుకోవాలన్నారు. ఈ శిభిరంలో అవగాహన పొందిన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

## బీజేపి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా బిల్లె రవి కురుమ

### నియామక పత్రం అందించిన జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి



సంగారెడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః బీజేపి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా బిల్లె రవి కురుమను నియమితుల య్యారు. ఈ మేరకు బుధవా రం రోజున సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్య క్షులు నరేందర్‌రెడ్డి నియా మక పత్రాన్ని బిల్లే రవి కురు మకు అందజే సి సన్మానిం చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపి సిద్ధాంతం, ఆద ర్శాలకు పునరంకితమై నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిం చాలన్నారు. తగిన సమయమిచ్చి జిల్లాలోని నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేయాలని, జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిపై ఉద్యమాలు చేపట్టి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం బీజేపి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా ఎన్నికైన బిల్లే రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని, తన శాయ శక్తులా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

# హామీల అమలులో కేసీఆర్ సర్కార్ విఫలం



సిద్దిపేట రూరల్, ఆగస్టు 16 మనం న్యూస్ః ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. బుధవారం పార్టీ పిలుపు మేరకు పల్లెపాట – బస్తి బాట కార్యక్రమంలో పట్టణంలోని పలు వార్డుల్లో తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని, రాష్ట్ర ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని మండిపడ్డారు. తొమ్మిదేళ్లుగా అర్హులకు డబుల్ ఇండ్లు ఇస్తామని చెప్తున్న ప్రభుత్వం నేటికీ ఇండ్లు ఇవ్వకపోవడం ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. రైతుబంధు పథకం వల్ల సన్న చిన్నకారు రైతులకంటే భూస్వాములకే ఎక్కువ లబ్ధి జరుగుతుందన్నారు. లక్ష ఉద్యోగాలిస్తామన్న కేసీఆర్ ప్రభుత్వం ఊరికో

**-తెలంగాణ అభివృది చెందాలంటే అది బీజేపితోనే సాధ్యం**

**-బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి**

ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తాజాగా దళితబంధు పథకం అందిస్తామని చెప్పి ఎక్కడా అర్హులైన దళితులకు పథకం అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే, అవినీతి పాలన పోవాలంటే అది కేవలం బీజేపి తోనే సాధ్యమన్నారు. కావున ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఉపేందర్‌రావు, పత్రి శ్రీనివాస్ యాదవ్, గోనె మార్కండేయులు, గాడిపల్లి అరుణరెడ్డి, పద్మ, సుగుణ, జ్యోతి ,యాదవ్ రావు, భోగి శ్రీనివాస్, సాయికిరణ్, అశోక్, వేణు, నరేష్, శేఖర్ , క్రాంతి శోభన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరె కటికలకు వైన్స్ టెండర్లలో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16 మనం న్యూస్ః ఆరెకటికలంతా ఐక్య పోరాటం చేస్తేనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆరెకటిక అభివృద్ధి సంఘం

**-సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజభీంకార్ అశోక్ దాదా**

రాష్ట్ర అధ్యక్షులు గజభీంకార్ అశోక్ దాదా అన్నారు. ఈనెల 18న సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్‌లో నిర్వహించతలపెట్టిన మహాధర్నా కార్యక్రమం కరపత్రికను సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆరెకటికలకు వైన్స్ టెండర్లలో 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమకు మాట ఇచ్చారని, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై పునరాలోచించి తమకు 30 శాతం రిజర్వేషన్‌లు వైన్స్ టెండర్లలో కల్పించాలని కోరారు. అలాగే 500 కోట్లతో ఆరెకటికల అభివృద్ధికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, బిసిడి నుండి తమను బిసి ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం ఈనెల 18న హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధార్నా కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకిషన్, రవిందర్, జిల్లా అధ్యక్షులు మధు సూదన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అనుచరులకేనా ప్రభుత్వ పథకాలు

**-అసలైన అర్హులకు దక్కని పథకాలు**

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్**

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16 మనం న్యూస్ః అధికార పార్టీ అనుచరులకే దళితబంధు మైనార్టీ బంధు ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆరోపించారు. సిద్దిపేటలో బుధవారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు మద్యం టెండర్లపై ఉన్న ఆసక్తి ప్రజా సంక్షేమంపై లేదన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తెరాస పార్టీ నాయకులు వారి అనుచరులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు దక్కుతున్నాయని, అసలైన అర్హులకు దక్కడం లేదన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ. 3 లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు కొత్త రూల్స్ పెడుతూ మాట మార్చిందన్నారు. వారికి ఎలాంటి షరతులు లేకుండా మూడు లక్షలు అందించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంఒలకి వస్తుందని, అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, యువజన పట్టణ అధ్యక్షులు గయజుద్దీన్, సిద్దిపేట పట్టణ ప్రధాన కారద్యాదరి మధు, అనిల్, సంతోష్ గౌడ్, సిద్ధిరాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రెండవ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

**-రెండవ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె**



సిద్దిపేట రూరల్, ఆగస్టు 16 మనం న్యూస్ః కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కంటిమీద కునుకు లేకుండా ప్రజలకు సేవలందించిన రెండవ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించానలి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో రెండవ ఏఎన్ఎం లుగా పని చేస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో రెండవ ఏఎన్ఎంలు బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు ఏఐటియుసి కిస్టాపురం లక్ష్మణ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రుల్లో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు గత పది రోజులుగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లయినా లేదన్నారు. విఆర్ఏలను, ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన రాష్ట్రప్రభుత్వం రెండవ ఏఎన్ఎంలను కూడా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ఎంతో సేవ చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## బొబ్బాయిపల్లి హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి నిధుల మంజూరు



కొండపాక, ఆగస్టు 16 మనం న్యూస్ః కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి మంత్రి హరీష్‌రావు రూ. 10 లక్షలు మంజూరు చేసినట్లు ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ, గ్రామ సర్పంచ్ కోల శ్రీనివాస్ తెలిపారు. పురాతన దేవాలయం శిథిలావస్థకు చేరడంతో నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరగానే రూ. 10 లక్షలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా ముదిరాజ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఎన్నిక

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16 మనం న్యూస్ః జిల్లా ముదిరాజ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జీకురు పరమేశ్వర్, అధ్యక్షులుగా గోవిందు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పిట్ల తిరుపతి, ఉపాధ్యక్షులుగా చిలుముల వెంకటేశం , తుమ్మల తిరుపతి, గొట్టం కోటేశ్వర్‌రావు, బండి ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా చెరుకు సతీష్, జెట్టి మహేష్, కోశాధికారిగా జక్కుల శ్రీకాంత్, మీడియా సెల్ కన్వీనర్‌గా బైరి సతీష్, కార్యవర్గ సభ్యులుగా పిట్ల శ్రీనివాస్ , మద్దికుంట శ్రీనివాస్, చిరంజీవి, నారదాసు ఈశ్వర్, తౌటి బాబు, సౌడు స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ముదిరాజ్ జర్నలిస్టుల సమస్యల పరిషాకరానికి కృషి చేస్తామన్నారు.

## మోడల్ స్కూల్‌లో హిందీ టీచర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

కొండపాక, ఆగస్టు 16 మనం న్యూస్ః కొండపాక మోడల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం)లో టిజిటి హిందీ టీచర్ పోస్ట్ కోసం ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వనీసా తెలిపారు. గంటల ప్రాతిపదికన బోధించడానికి ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు నేరుగా పాఠశాలలో హాజరు కావాలన్నారు. ఇది పూర్తిగా తాత్కాలికమే అని, గంటల ప్రాతిపదికన గౌరవ వేతనం అందించబడుతుందన్నారు.





# స్వరాష్ట్రంలోనే బీసీలకు సముచిత స్థానం

- చివరి లబ్ధిదారుడికి అందే వరకూ కొనసాగింపు
- ఇది నిరంతర కార్యక్రమం
- సబ్బండ వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం
- నాడు సబ్సిడీలతో రుణం ఇస్తే... మేం వందశాతం సబ్సిడీతో ఇస్తున్నాం
- బీసీ కులవృత్తుల లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున చెక్కుల అందజేత
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్,ఆగస్టు 16,(మనం న్యూస్): స్వరాష్ట్రంలోనే బీసీ వర్గాలకు సముచిత స్థానం లభించిందని, సమైక్య రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు మొండి చెయ్యి చూపాయని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. బీసీ కులవృత్తులకు రూ.లక్ష ఆర్థికసాయం కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని 295 ల మంది లబ్ధిదారులకు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీచైర్ పర్సన్ రోజాశర్మతో కలిసి చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్ కుమార్ మాట్లాడుతూ 60 ఏండ్లు పాలించిన ప్రభుత్వాలు బీసీలు, బీసీ కులవృత్తిదారులను పట్టించుకోకపోవడంతో వారికి తీరని అన్యాయం జరిగిందన్నారు. అప్పుడు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తామని ప్రకటించినా, బ్యాంకులు పెట్టే సవాలక్ష కొర్రీల వల్ల వృత్తిదారులకు ఎప్పుడూ సరైన ఆర్థికసాయం అందలేదన్నారు. తప్పిదారి రుణాలు దొరికినా వాటిని తిరిగి చెల్లించే పరిస్థితులు లేక ఉన్న ఆస్తులను అమ్ముకున్న ఘటనలు ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేట్ సంస్థలు విజృంభించడంతో కులవృత్తులకు ఇబ్బందికర వాతావరణం వచ్చిందన్నారు. స్వరాష్ట్రం సాధించిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారితో పాటు, కుల వృత్తుల వారి సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. సంపదను సృష్టించే జ్ఞానంతో పాటు, పేదలకు పంచే తెగువ, చొరవ కేవలం సీఎం కేసీఆర్‌కు మాత్రమే ఉందన్నారు. బ్యాంకు లింకేజీ లేకుండా ఆర్థిక సాయాన్ని చేపట్టడం చాలా గొప్ప విషయమన్నారు. ఆర్థిక సాయం కార్యక్రమం నిరంతరం ఉంటుందని, చివరి లబ్ధిదారుడికి సైతం అందించే వరకు పథకం కొనసాగుతుం



దన్నారు. ప్రతి నెలా 300 మంది వృత్తిదారులకు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. నియోజకవర్గంలో 7232 మంది బిసి బంధుకు దరఖాస్తు చేసుకోగా 6022 మందిని లబ్ధిదారులుగా గుర్తించామన్నారు. సీఎం కేసీఆర్ కులవృత్తులకు పెద్దపీట వేశారని ఆయన స్పష్టం చేసారు. గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ, ముదిరాజు సోదరులకు చెరువులలో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను వదులుతుందని అలాగే చెరువుల పై వాళ్లకు హక్కులు కల్పించామని, దళితబంధు, బీసీ బంధు, రైతులకు రైతుభీమా, రైతు బంధు, రుణమాఫీ వివిధ సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా అద్భుతంగా పరిపాలన సాగిస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా సబ్బండ వర్గాల సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పీచైర్‌పర్సన్ సుధీర్‌కుమార్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు కొక్కుల కీర్తి, లకావత్ మానస, మాలోతు లక్ష్మి, కోహెడ జడ్పీటీసీ నాగరాజు శ్యామల, కౌన్సిలర్‌లు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల కార్యకర్తలు, తదితరులున్నారు.

## బెల్ట్‌షాపులను ఎత్తివేయాలి

### ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా



హుస్నాబాద్,ఆగస్టు 16,(మనం న్యూస్): పట్టణ కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను ఎత్తివేయాలని గురువారం పట్టణ కేంద్రానికి చెందిన మహిళలు స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమానికి బిసి నాయకుడు పచ్చిమట్ల రవీందర్ మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలి పని చేసుకుని జీవించే కార్మికులు, యువకులు మద్యానికి బానిసై ఆర్థికంగా నష్టపోవడంతో పాటు అనారోగ్యం పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసాడు. దీంతో ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నడుస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. లివర్ సంబంధిత వ్యాధితో ఇప్పటికే పట్టణ కేంద్రంలో 20 మంది చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాత్రి రెండు గంటల వరకు కూడా మద్యం అమ్మకాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 న కూడా విచ్చలవిడిగా బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయించారని ఆయన మండిపడ్డారు. ఎక్సైజ్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న సుభాష్‌నగర్‌లోని బెల్ట్‌షాపులు స్వాతంత్ర్య దినోత్సవం నాడు కూడా అమ్మడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పూదరి శ్రీనివాస్, పిల్లి కనుకయ్య, తాళ్ళపల్లి రాజయ్య, పిల్లి కనుకవ్వ, బైరి రవీందర్, తాళ్ళపల్లి కొంరయ్య, బండి యాదగిరి, సుదగోని కనకయ్య, బండారు రామస్వామి, పూదరి రామస్వామి, తాళ్ళపల్లి స్వరూప, బైరి రాధ, బైరి రమ, పోలవేని మల్లవ్వ, తదితరులున్నారు.

# కమీషన్ల కోసం కక్కుర్తి

- పథకాలన్నీ బీఆర్ఎస్ నేతలకే
- అర్హులకు మాత్రం మొండిచేయి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



హుస్నాబాద్,ఆగస్టు 16,(మనం న్యూస్): కమీషన్ల కోసం బీఆర్ఎస్ నేతలు కక్కుర్తి పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో నిర్వహించిన బీజేపీ ''పల్లెబాట'' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశపెడుతున్న పథకాలు ఎవరెవరికి వచ్చాయో ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు బీజేపీ తరుపున గ్రామ గ్రామన పర్యటిస్తున్నామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గృహలక్ష్మి, బిసి బంధు, డబుల్ బెడ్‌రూం, దళితబంధు పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందడంలేదని ఆయన మండిపడ్డారు. గ్రామాల్లో పర్యటిస్తుంటే ఏవరిని కలిసిన గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు పథకాలు రావడం లేదని ప్రజలు స్పష్టంగా తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ



ప్రజాప్రతినిధులు, నాయకులు కమీషన్లకు కక్కుర్తి పడి, వాళ్లకు కమీషన్లు ఇచ్చే వారి దగ్గరి నుండి పైసలు తీసుకొని పథకాలను అందజేస్తున్నారని ఆయన ఆరోపించారు. అర్హులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. మహ్మదాపూర్ గ్రామానికి చెందిన పొన్నం మూగయ్య ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవడంతో సమస్యను అధికారులకు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికి అతనికి డబుల్ బెడ్‌రూం, గృహలక్ష్మి పథకం ఇవ్వకపోవడం బాధకరమన్నారు. ఇల్లు లేక కుటుంబంతో సహ మరో ఇంటిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి అర్హులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న బీజేపీ నాయకులను కలవండి మీ సమస్యను తెలియపర్చండి మీ తరుపున మేము పోరాడుతాం అంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బద్దిపడగ జయపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పూదరి కిష్టయ్య, కోశాధికారి ఇటిక్యాల కుమార్‌స్వామి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు కవ్వ రాంరెడ్డి, బూత్ అధ్యక్షుడు బొల్లి సుధాకర్, నాయకులు కోమటి సత్యనారాయణ, ఏలవేని శ్రీనివాస్, వేముల సాయి, జెట్టి సాయి, అలివేలి చింటు, ఏము రమేశ్, తదితరులున్నారు.

## హైకోర్టు ప్రశంసాపత్రం అందుకున్న పిపి వెంకట్‌లింగం



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16 మనం న్యూస్ః స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా సెషన్స్ కోర్టులో పిపిగా పని చేస్తున్న వెంకటలింగం హై కోర్టు నుండి ప్రశంసా పత్రాన్ని అందకున్నారు. నేరస్తులకు శిక్షలు పడడంలో కోర్టుల్లో మొదటి స్థానంలో నిలిచిన పిపి వెంకటలింగం చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ ప్రసాద్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు. ఈ సందర్భంగా వెంకటలింగం మాట్లాడుతూ ఈ గుర్తింపు రావానికి సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత, పోలీస్ అధికారుల ప్రోత్సా హం, సలహాలు, సూచనలు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రథమ స్థానం ప్రశంసా పత్రం అందుకున్న పిపి వెంకటలింగంను పోలీస్ అధికారులు , కోర్టు సిబ్బంది తదితరులు అభినందించారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



సంగారెడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదురు గా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి సెకంట్ ఏఎన్ఎంలుగా గ్రామాల్లో పని చేస్తున్నప్పటికీ నేటికీ పర్మినెంట్ చేయకపోవడం చాలా బాధాకరమ న్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, మాధవి, సంపూర్ణ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకై వెళ్తున్న యువకుడికి టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ సన్మానం



సంగారెడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః మెరుగైన చదువుల కోసం అమెరికా వెళ్తున్న యుఃవకుడికి టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ బుధవారం సన్మానించారు. సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో చింతా ప్రభాకర్‌ను మర్యాదపూర్వ కంగా కలిసి తరుణ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పై చ దువుల కోసం అమెరికా వెళ్తున్న తరుణ్‌ను చింతా ప్రభాకర్‌రెడ్డి అభి నందించి సంతోషం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ప్రవర్తనతో మెలిగి తల్లిదండ్రులకు,ఈ ప్రాంతానికి మంచి పేరు తీసు కురావాలని తరుణ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుగౌడ్, ఆర్. వెంకటేశ్వర్లు, చెన్నయ్య, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు

## ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

కొండపాక, ఆగస్టు 16 మనం న్యూస్ః ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా భవిష్యత్తులో రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని జిల్లా పట్టు పరిశ్రమ అ ధికారిని సునీత అన్నారు. కొండపాక మండలం దుద్దెడ రైతు వేదికలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, కొండపాక మండలాలకు చెందిన రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాల్సిన ఆవశ్యకత, లాభాలపై అవగాహన కలిపచారు. సాగు పద్ధతులపై





ఆర్టికల్చర్, ఉద్యానవన శాఖ ఆయిల్‌ఫెడ్ వ్యవసాయ శాఖ అనుసం ధానంతోపాటు పలు అంశాలను వివరించారు. ఆయిల్ ఫెడ్ రాష్ట్ర కన్సల్టెంట్ రాజశేఖర్‌రెడ్డి సాగు ఏ విధంగా చేయాలి, అంతర పంటలు ఎలా వేసుకోవాలో వివరించారు. నెటాఫిమ్ ఏజి ఎం సుబ్బారావు, డ్రిప్ మేనేజ్‌మెంట్, ఫర్టిగేషన్, నీటి యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ సర్పంచ్ మహదేవ్ గౌడ్, వ్యవసాయ శాఖ గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, ఉద్యానవన అధికారి పండరి, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ శంకర్, కొండపాక మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, మద్దూరు, కొమురవెల్లి వ్యవసాయ అధికారులు రామకృష్ణ, నరేష్, మూడు మండలాల ఏఈఓలు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, కీర్తన, అనిల్ పాల్గొన్నారు.



## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం

### కార్పోరేటర్ పుష్ప నగేష్

రామచంద్రాపురం, ఆగస్టు 16 మనం న్యూస్ ప్రతినిధిః రామ చంద్రాపురం డివిజన్ రాయసముద్రం చెరువు కబ్జాపై మిగిలిన సిసి రోడ్డు పనులను కార్పోరేటర్ పుష్ప నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానికుల రాకపోక లకు, పాదచారులకు , వాహనదారులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుమారు రూ. 50 లక్షల జిహెచ్ ఎంసి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టడం జరుగు తుందన్నారు. ఎక్కడా ఎలాంటి లోపం లేకుండా నాణ్యాతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ శాఖ ఏఈ ప్రభు, రాంచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్త, వాసుదేవ్ , మల్లేశం పాల్గొన్నారు.

## రైతుబాంధవుడు సీఎం కేసీఆర్

### రైతుబీమాతో రైతన్నలకు ధీమా

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, ఆగస్టు 16 మనం న్యూస్ః రైతు హితమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తూ రైతు బాంధవుడిగా పేరుగడించారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కొనియాడారు. రైతుబీమా ప్రవేశపెట్టి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సీఎం కేసీఆర్‌కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కరువు కాటకాలతో, రైతన్నల ఆత్మహత్యలతో రైతుల ఆకలి చావులతో, ఆర్తనాదాలో తెలంగాణ ప్రాంతం తల్లడిల్లిపోయిందన్నారు. అప్పుల బాధతో రైతులు మరణిస్తే వారి కుటుంబాలు అనాథలయ్యాయని, తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేఈసార్ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ఇంత వరకు రాష్ట్రంలో 37 లక్షల 77 వేల మంది రైతులకు రైతుబీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కేవలం తొగుట మండలంలోనే 140 మంది రైతులకు పరిహారం అందించడం జరిగిందన్నారు. తెలంగాణ తరహాలో కాంగ్రెస్, బీజేపి రాష్ట్రాల్లో రైతుహిత పథకాలు అమలు అవుతున్నాయా అని ఆయన ప్రశ్నించారు. కావున రైతులు, ప్రజలు వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, ఏఎంసి వైస్ ఛైర్మన్ కంది రాంరెడ్డి, నాయకులు బిక్కనూరి శ్రీశైలం, అల్వాల రాజిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు మాదాసు అరుణ్‌కుమార్, కోల కనకయ్య, రమేష్, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## థియేటర్‌లో గాంధీ చలనచిత్రం ఉచిత ప్రదర్శన

సంగారెడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డిలోని థియేటర్లలో గాంధీ సినిమా ఉచిత ప్రదర్శనలను బుధవారం ప్రారంభించారు. సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గాంధీ సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా డిఈఓ వెంకటేశర్లు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ వరకు ప్రతి రోజు థియేటర్లలో ఉదయం గాంధీ సినిమా ఉచిత ప్రదర్శన వేయడం జరుగుతుందని, దీనికి అన్ని పాఠశాలల విద్యార్థులు



తప్పకుండా వీక్షించాలన్నారు.

# ఎంజేపి గురుకుల పాఠశాలలో

# వసతుల కరువు



దౌల్తాబాద్, ఆగస్టు 16 మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలంలోని లింగరాజుపల్లి మహాత్మా జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో కనీస వసతులు లేక టాయిలెట్‌లు, బాత్‌రూమ్‌లు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్ పారగణం మొత్తం అంతా కూడా గడ్డి, పిచ్చి మొక్కలతో నిండి ఉంది హాస్టల్‌లో కనీసం కిటికీలు కూడా లేవని, ఇదేంటని హాస్టల్ యజమాన్యాన్ని అడిగితే అంత సరిగానే ఉందని, పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్తున్నారన్నారు. కానీ ఇక్కడ వచ్చి చూస్తే మాత్రం పరిస్థితి జైలు కంటే మహా దారుణంగా ఉందని బిఎస్పీ నాయకులు వాపోయారు. హాస్టల్‌ను ఏ అధికారి సందర్శించడనే నెపంతో ఇక్కడి సిబ్బంది అంతా కప్పిపుచ్చే ప్రయత్నం చేసుత్నారని మండిపడ్డారు. బంగారు తెలంగాణ అని చెప్పి కేసీఆర్ వారి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారు కానీ హాస్టళ్లలో ఉండి చదువుకునే విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని వాపోయారు. ఇప్పటికైన వసతులు కల్పించకపోతే దుబ్బాక నియోజకవర్గం నుండి బహుజన సమాజ్ పార్టీ ఊరుకోదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జింక సంజీవ్, ఇంచార్జ్ అనాజ్‌పూర్ సంజీవ్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, కోశాధికారి ఎడ్ల శంకర్, బివిఎఫ్ కన్వీనర్ శ్రీరాముల సుధాకర్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు నల్కా నర్సింలు, ఉపాధ్యక్షులు ఉడుత స్వామి, రాయపోల్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి తదితరులు పాల్గొన్నారు.








## సీఎం చిత్రపటానికి విఆర్ఏల పాలాభిషేకం



పటాన్‌చెరు, ఆగస్టు 16 మనం న్యూస్ః గ్రామ రెవెన్యూ సహాయకులను క్రమబద్ధీకరించి నూతన పే స్కేల్ అమలు చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల విఆర్ఏలు కృతజ్ఞతలు తెలిపారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏలు మాట్లాడుతూ ఎంతో కాలంగా సమస్యగా నిలిచిన రెగ్యులరైజేషన్‌ను నేడు సీఎం కేసీఆర్ అంగీకరించి పే స్కేల్ అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మండల ఇంచార్జ్‌గా పట్నం మాణిక్యం



సంగారెడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః మెదక్ జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటనలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సాపూర్ మండల ఇంచార్జ్‌గా డిసిసిబి వైస్ ఛైర్మన్ పట్నం మాణిక్యంను నియమించారు. ఈ సందర్భంగా డిసిసిబి వైస్ ఛైర్మన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మెదక్ జిల్లాలో పర్యటిస్తున్నందున బహిరంగ సభకు భారీ ఎత్తున కార్యకర్తలను సమీకరించాల్సిన అవసరం ఉందని, రాబోయే ఎన్నికల్లో తిరిగి కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు విధానాలను గ్రామస్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధికి

# గొర్రెల యూనిట్ల పంపిణీ

### లబ్ధిదారులు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి



మిరుదొడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః గొల్లకుర్మల ఆర్థిక అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి గజ్జల సాయిలు, తెరాస జిల్లా నాయకులు లింగం, వల్లాల సత్యనారాయణలు అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మారం గ్రామంలో 11 మంది రెండో విడతల గొర్రెల యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకోగా 9 మందికి మంజూరు కావడం జరిగిందన్నారు. రూ. 1.75 లక్షలతో ఒక్కో కుటుంబానికి 20 గొర్రెలతోపాటు ఒక గొర్రె పొట్టేలును అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్ప బాగులు, వైద్యాధికారి మౌనిక, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజు, తెరాస నాయకులు ఎల్లారెడ్డి, ఉప్పలయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి సోలిపేట సుజాత పరామర్శ

### ఆర్థిక సాయంతోపాటు 50 కిలోల బియ్యం అందజేత

మిరుదొడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః బాధిత కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని బిఆర్ఎస్ నాయకురాలు సోలిపేట సుజాత అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో ఇటీవల మత్స్యకార్మికులు చంద్రమౌళి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రమౌళి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చొరవ తీసుకుంటామన్నారు. అనంతరం మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని, ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు చంద్రం, రాజేశ్వర్, రవికుమార్, మురళి, రాజిరెడ్డి, చంద్రం, నర్సింహారెడ్డి, రమేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలు

# దేశానికే ఆదర్శం

### -రైతుబాంధవుడు సీఎం కేసీఆర్

### -ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మిరుదొడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అక్బర్‌పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ర్యాకం శ్రీరాములు అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు రైతులకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపి నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలోప్రజలు లేరని, వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రతిపక్షాలు ఆరాటపడుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు ఆర్థికంగా



ఎదగాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బుచ్చయ్య, యాదగిరి, పిఎసిఎస్ ఛైర్మన్ కైలాసంతోపాటు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## మోడల్ స్కూల్‌లో గంటల ప్రాతిపదికన ఉపాధ్యాయుల భర్తీకి ఆహ్వానం

దౌల్తాబాద్, ఆగస్టు 16 మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో టిజిటి ఇంగ్లీష్, పిజిటి ఇంగ్లీష్, కెమెస్ట్రీ (ఇంగ్లీష్ మీడియం) సబ్జెక్టులను గంటల ప్రాతిపదికన బోధించడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు సంబంధిత పత్రాలతో ఈనెల 17వ తేదీన నేరుగా పాఠశాలలో హాజరు కావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 18, 200 వేల వేతనం అందించబడుతుందని, ఈ నియామకం పూర్తిగా తాత్కాలికమని, పీరియడ్ ప్రకారం గౌరవ వేతనం ఇవ్వబడుతుందన్నారు.

## బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ



సిద్దిపేట రూరల్, ఆగస్టు 16 మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పూట గడుపుతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులుగా రెక్కల సురేందర్‌రెడ్డిని నియమించి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దొంతిరెడ్డి మహిపాల్‌రెడ్డితో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బాలకృష్ణరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. కిసాన్‌సెల్ రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోర్నాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గుర్రం అంజిరెడ్డి, బింగి యాదగిరి, సిద్దిపేట రూరల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనిల్‌రెడ్డి, పుల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు కనకయ్య గౌడ్, చిన్నగుండవెల్లి గ్రామశాఖ అధ్యక్షులు పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంస్కారంతో కూడిన విద్యను అందించాలి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16 మనం న్యూస్ః నేటి తరం విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను, సంస్కారాన్ని అందించాలని సరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటన మంత్రి శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులతో ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించగా శ్రీనివాస్‌రావు విద్యార్థులను ఉద్దేశించి ఎందరో మహానుభావుల జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ సెక్షన్ రవిందర్, ప్రధాన ఆచార్య మోతుకు నరేష్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎస్‌పిడి కార్యాలయానికి తరలిన ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులు

### తెరుచుకోని మండల వనరుల కేంద్రం

మిరుదొడ్డి, ఆగస్టు 16 మనం న్యూస్ః సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మిరుదొడ్డి మండల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎస్‌పిడి కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షణ అభియాన్‌లో పని చేస్తున్న అన్ని విభాగాలకు ఉద్యోగ భద్రతతోపాటు సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి ప్రమాదబీమాతోపాటు ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. గత ఎన్నికల ముందు హామీ ఇచ్చినప్పటికీ హామీలు హామీలుగానే మిగిలిపోయాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్ఏలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు.

**-తెరుచుకోని ఎంఈఓ కార్యాలయం**

మిరుదొడ్డి మండల ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ ఎస్‌పిడి కార్యాలయానికి తరలివెళ్లడంతో మిరుదొడ్డి మండల ఎంఈఓ కార్యాలయం తాళం తీసేవారు కూడా దిక్కులేరు. నెలకు సుమారు రూ.30 వేల నుండి రూ. 1 లక్షకు పైగా జీతాలు తీసుకునే పర్మినెంట్ ఉద్యోగులు కార్యాలయానికి కూడా రాకపోవడంతో ఎంఈఓ కార్యాలయం తాళాలు కూడా తెరుచుకోలేదు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులతో పని చేయించుకుంటున్నప్పటికీ వారు లేకపోవడంతో లక్షల రూపాయలు జీతాలు తీసుకునే సార్లు రాకపోవడం విడ్డూరంగా ఉందని అక్కడికి వచ్చిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## జర్నలిస్టు తండ్రి పాడె మోసిన బీజేపి సీనియర్ నాయకులు రాజగోపాల్



దౌల్తాబాద్, ఆగస్టు 16 మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన సాక్షి రిపోర్టర్ గొల్లపల్లి నగేష్ తండ్రి గొల్లపల్లి లింగయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపి సీనియర్ నాయకులు నాయిని రాజగోపాల్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చేరుకొని నగేష్ తండ్రి లింగయ్య పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, భద్రయ్య, లాలు, బీజేపి నాయకులు కుమ్మరి నర్సింలు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ



దుబ్బాక, ఆగస్టు 16 మనం న్యూస్ః భారత రాజ్యాంగం తమకు కల్పించిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ అన్నారు. బుధవారం నీలకంఠ సమాజ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటును ఎవరికి అమ్ముడుపోకుండా సగర్వంగా వేయాలని సూచించారు. అంతేకాకుండా త్వరలో 5కె రన్ నిర్వహిస్తామని, దానికి అందరూ సహకరించాలని సూచించారు. ఓటు హక్కు అవగాహనపై ఈనెల 19వ దుబ్బాకకు అడిషనల్ కలెక్టర్ రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని సిఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ సమాజ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక అభివృద్ధిపై బిఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదు

**-నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిరుద్యోగులకు మోసం**

**-ఉపాధి కల్పనలోనూ ప్రభుత్వం విఫలం**

**-కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు డా. పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి**

దుబ్బాక టౌన్, ఆగస్టు 16 మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిపై బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాక నియోజకవర్గం ఎందుకు అభివృద్ధి చెందలేదో ఇక్కడి ప్రాంత ప్రజలకు తెలపాలని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు డా. పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మారెమ్మ దేవాలయం నుండి దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్‌కుమార్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులు నక్క బాల వెంకన్న, గున్నాల సాయికృష్ణలు గజమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని రెడ్డి సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని విమర్శించారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పిన రాష్ట్ర





ప్రభుత్వం నేటికీ రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. చేసిన రుణమాఫీ కూడా వడ్డీలకు సరిపోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల పేరిట ఇళ్లు నిర్మించి ఇస్తే కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని మాయమాటలు చెప్పి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నేటికీ నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. నిరుద్యోగులకు రూ. 3016 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదని, కనీసం యువతకు ఉపాధి కల్పనలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పేరుకే పేపర్‌లో ప్రకటనలు ఇస్తూ నిరుద్యోగులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సీఎం కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్‌రెడ్డి, దండబోయిన శ్రీనివాస్, ఏలూరి కమలాకర్, అందె రాజిరెడ్డి, బ్యాగరి నవీన్, ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి



సిద్దిపేట రూరల్, ఆగస్టు 16 మనం న్యూస్ః వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటించాలని ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై, మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని, అతి వేగానికి, సాధారణ వేగానికి 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఇందిరాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



సిద్దిపేట , ఆగస్టు 16 మనం న్యూస్ ప్రతినిధిః పట్టణ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. నడుస్తూ చెత్త ఏరివేద్దాం కార్యక్రమంలో భాగంగా బుధవారం మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు 23వ వార్డులో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌తో కలిసి వార్డులో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్లకు ఇరు వైపులా ఉన్న చెత్తను వేరు చేశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటి ముందుకు వచ్చే చెత్త వాహనానికి అందివ్వాలని సూచించారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరు మృతి మరొకరికి గాయాలు



తొగుట, ఆగస్టు 16 మనం న్యూస్ః తొగుట మండలం పెద్దమాసాంపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్దిపేటకు చెందిన రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేటకు చెందిన రాజు, శివ టిఎస్ 38 ఏ 5022 అనే నెంబర్ గల ద్విచక్ర వాహనంపై మర్పడగ నుండి తొగుట వైపు వెళ్తున్నారని, ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి ఇరువురు కిందపడిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో రాజు మృతి చెందగా శివ తీవ్రంగా గాయాలపాలైనట్లు సమాచారం. గాయపడ్డ శివను వెంటనే సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. కాగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దళితబంధుతో దగా

**దళితులను మోసం చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్**

**డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్**



సిద్దిపేట, ఆగస్టు 16 మనం న్యూస్ ప్రతినిధిః బిఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పేరు చెప్పి దగా చేస్తుందని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. బుధవారం జిల్లాలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పేరు చెప్పి పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టారన్నారు. ప్రతి ఊరికి ఐదు, ఆరు మాత్రమే ఇచ్చి దళితులను మోసం చేస్తున్నారన్నారు. కేవలం బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే దళితబంధు వస్తుందని, గతంలోప్రతి దళితునికి మూడెక రాల భూమిని అందిస్తామని చెప్పి మోసం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్, ఉపాధ్యక్షులు పర్శరాములు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**మధ్యాహ్న భోజన పథకాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్**




సిద్దిపేట , ఆగస్టు 16 మనం న్యూస్ ప్రతినిధిః ప్రభుత్వ పాఠశాలలన్నీ కార్పోరేట్‌కు ధీటుగా బలోపేతం చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో డిఈఓ, ఎంఈఓ, ఎంఎస్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వందశాతం తప్పనిసరిగా ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం పనితీరును ఎప్పటికప్పుడు హెచ్ఎం పరిశీలించాలన్నారు. ప్రతి నెల 3వ శనివారం రోజున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్, గ్రామ సర్పంచ్ అందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యా విషయాలపై చర్చించి మెరుగైన విద్యాభ్యాసం అందేలా కృషి చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు టిఎల్ఎంను రూపొందించాలన్నారు. మన ఊరు మన బడి పథకంలో డిజిటల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా టివిలు అమర్చి అందులో విద్యార్థులకు పాఠ్యాంశ బోధన టివిల ద్వారా చూపించాలన్నారు. ఎంఈఓ, ఎంఎన్ఓ నెలలో ప్రతి పాఠశాలను పర్యవేక్షణ చేసి విద్యాబోధన సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# నవజాత శిశువు మృతి



హుస్నాబాద్,ఆగస్టు 16,(మనం న్యూస్)ః పురిటి నొప్పులతో ఆసుపత్రిలో చేరిన గర్భిణికి సహజ ప్రసవం అవుతుందేమోనని వైద్యులు నిరీక్షించారు. కానీ నిరీక్షణే నవజాత శిశువు మృతికి కారణమైంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా తరిగొప్పుల మండలానికి చెందిన నడిగొట్టు సంధ్యారాణి, ప్రసవం కోసం తల్లి గారి ఇంటికి (హుస్నాబాద్)కు వచ్చింది. పురిటి నొప్పులతో బాధపడుతుండటంతో మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు ఆమెను హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. ఆమెను పరీక్షించిన వైద్యులు రాత్రి వరకు కూడా ప్రసవం చేయలేదన్నారు. దీంతో నొప్పులు ఎక్కువ అవ్వడంతో సంబంధిత వైద్యులెవరూ లేకున్నా రాత్రి సమయంలో ప్రసవం చేసారని వారు తెలిపారు. మగ శిశువు జన్మించాడు అన్నారు. శిశువు జన్మించగానే శిశువు ఆరోగ్యం బాగాలేదని కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్ళాలని వైద్యులు సూచించినట్లు వారు పేర్కొన్నారు. కరీంనగర్ తీసుకెళ్లిన వెంటనే అక్కడి వైద్యులు మృతి చెందిన శిశువును ఎందుకు తీసుకొని వచ్చారంటూ ప్రశ్నించారని వారు తెలిపారు. నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించి రాత్రి సమయంలో ప్రసవం చేయగా స్వాతంత్ర్య దినోత్సవం అవ్వడంతో గైనకాలజిస్టు, పిడియాట్రిషన్ వైద్యులెవరూ అందుబాటులో లేకపోవడంతో నవజాత శిశువు మృతి చెందారంటూ వారు ఆరోపించారు. మాకు ముందే వైద్యులు లేరని చెబితే మేమే వేరే ప్రాంతానికి వెళ్లి ప్రసవం చేసుకునే వాళ్లం కదా అంటూ మీడియా ముందు కుటుంబీకులు గోడు వెల్లబోసుకున్నారు. మృతి చెందిన శిశువుతో కుటుంబీకులు ఇంటి వద్దనే అందోళన చేపట్టారు. దీంతో ఓ స్థానిక ప్రజాప్రతినిధి జోక్యంతో గొడవ సద్దుమణిగినట్టు సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వాసుపత్రిలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా మంత్రి, అధికారులు, ప్రజాప్రతినిధులు, చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### పుట్టగానే నో హార్ట్‌బిట్..........

### ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేశ్ రెడ్డి



ప్రసవం జరిగిన వెంటనే పుట్టిన నవజాత శిశువుకు గుండె కొట్టుకు లేదన్నారు. శ్వాస, ఏడుపు కూడా లేదన్నారు. సిపిఆర్ చేయడంతో... కొంచెం శ్వాస వచ్చినట్టు అనిపిస్తే వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్ళాలని సూచించినమని ఆయన తెలిపారు. వాళ్లతో పాటు అడ్మిట్ అయిన ముగ్గురు గర్భిణీలు డెలివరీ అయ్యి బాగున్నారు. వైద్యుల నిర్లక్ష్యం ఏ మాత్రం లేదన్నారు.



### మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్తా

### మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో నవజాత శిశువు మృతి చెందడం బాధాకరం. వైద్యుల నిర్లక్ష్యంతోనే నవజాత శిశువు మృతి చెందినదా లేదా అనే దాని మీద వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు విన్నవించి దర్యాప్తు చేయాలని కోరుతా. వైద్యుల నిర్లక్ష్యంతోనే నవజాత శిశువు మృతి చెందినట్లయితే వైద్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా.



## సర్కారు బడులకు చేయూతనందిస్తాం

జగదేవ్‌పూర్, ఆగస్టు 16 మనం న్యూస్ః సర్కారు బడుల్లో చదివే పేద విద్యార్థుల అభివృద్ధికి టెక్నిస్ గ్రూప్ సభ్యులు ఎల్లప్పుడూ చేయూతనందిస్తామని కంపెనీ డైరెక్టర్ వీరారెడ్డి గ్రూపు సభ్యులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐదు సైకిళ్లు, మూడు ల్యాప్‌టాప్‌లు టెక్‌విష్ గ్రూప్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత ఐదు లక్షల ఖర్చుతో విద్యాభివృద్ధికై ఖర్చు చేశామన్నారు. భవిష్యత్తులో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తమ కంపెనీ ద్వారా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సజితా నాయర్, రేఖా కోమత్, సాయిచందర్, సునీత్‌రెడ్డి, హరీష్‌బూరా తదితరులు పాల్గొన్నారు.

### చిన్నకిష్టాపూర్ జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో

## అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ

### భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడి సొంత ఖర్చులతో ఏర్పాటు



జగదేవ్‌పూర్, ఆగస్టు 16 మనం న్యూస్ః స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిన్నకిష్టాపూర్ జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె. భాస్కర్‌రెడ్డి తన సొంతంగా రూ. 25 వేల ఖర్చుతో ఏర్పాటు చేసిన డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం విగ్రహాన్ని సర్పంచ్ కనకయ్య, ఎంపిటిసి భగవంతం, హెచ్‌ం శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో పుట్టి రాష్ట్రపతిగా ఎదిగి దేశానికి సేవలందించారన్నారు. రాకెట్లు తయారు చేసి అంతరిక్ష కేంద్రంలోనూ తన సేవలందించారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బ్రహ్మాచారి, ఎస్ఎంసి ఛైర్మన్ మల్లేశం, యువజన సంఘాల నాయకులు గోపాల్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దేవి రవిందర్ మరిన్ని సేవలందించాలి

### ఘనంగా దేవి రవిందర్ జన్మదిన వేడుకలు



గజ్వేల్, ఆగస్టు 16 మనం న్యూస్ః దేవి రవిందర్ ప్రజలకు భవిష్యత్తులో మరిన్ని సేవలందించాలని నేతలు అభిప్రాయపడ్డారు. దేవి రవిందర్ జన్మదినం సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వద్దకు ర్యాలీ తీసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. దళిత సంఘాల నేతలు రవిందర్‌కు శాలువాతో సన్మానించి కేకు కట్ చేయించారు. అనంతరం భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేత శంకర్ మాట్లాడుతూ ఆత్మీయతకు, మానవత్వానికి రవిందర్ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మంజులారెడ్డి పరామర్శ



హుస్నాబాద్,ఆగస్టు 16,(మనం న్యూస్)ః పట్టణ కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన బత్తిని మల్లేశ్ గౌడ్ ఇటీవల ఆనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఆనంతరం కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అంద జేసారు. ఆమె వెంట మంజులక్క యువసేన సభ్యులు పొలవేని శ్రీ.దర్, సుమంత్, దీపక్, రాజు, సాయి, వినయ్, రఫీ, చందు, శివ, బన్నీ, నాజిర్, అక్షయ్, శివ, భువన్, కాలనీ వాసులు, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు సోలిపేట సుజాత పరామర్శ

### పలు కుటుంబాలకు ఆర్థిక సాయం



దుబ్బాక, ఆగస్టు 16 మనం న్యూస్ః బాధిత కుటుంబాలను ఆదుకోవడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని కూరపాటి బంగారయ్య, అక్బర్‌పేట మండల పరిధిలోని మోతె గ్రామానికి చెందిన చంద్రమౌళి, భూంపల్లికి చెందిన అధికం రాజు చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం దుబ్బాక మండలంలోని రఘోత్తంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి అశోక్‌రెడ్డి తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి అంత్యక్రియల్లో పాల్గొని ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా సోలిపేట సుజాత రామలింగారెడ్డి మాట్లాడుతూ సోలిపేట కుటుంబం ఉన్నంత వరకు కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, బాధిత కుటుంబాలకు పూర్తిగా అండగా ఉండి వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు. వారి వెంట సర్పంచ్‌లు వంజరి శ్రీనివాస్, బక్కి భాగ్యలక్ష్మి, నాగభూషణం, కార్యకర్తలు కొట్టె ఇందిర, ధాతృక భాగ్యలక్ష్మి, ఆస రాజశేఖర్, దిలీప్‌రెడ్డి, కిషన్, రమేష్, వడ్ల రాము, కుమ్మరి కనకరాజు, పెంటి కిషన్, బక్కి చంద్రం తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత




జగదేవ్‌పూర్, ఆగస్టు 16 మనం న్యూస్ః మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన మెట్టు ముత్తయ్య చిన్నకుమారుడు మెట్టు లక్ష్మణ్ లావణ్య దంపతుల పెద్ద కుమారుడు అక్షయ్ ఆరోగ్య సమస్యతో గతంలో ఆసుపత్రిలో చికిత్స పొంది అధిక మొత్తంలో డబ్బులు ఖర్చయ్యాయి. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు మంజూరు చేసుకోగా రూ. 70 వేల సీఎంఆర్ఎఫ్ మంజూరైంది. ఈ మధ్య కాలంలో సమస్య మళ్లీ రావడంతో మాజీ ఉప సర్పంచ్ స్వామిని సంప్రదించగా సర్పంచ్‌వద్దకు వచ్చి వారి సమస్యను వివరించి ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, లక్ష్మణ్ వారి అబ్బాయి సమస్యను వివరించిన వెంటనే లక్ష రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆడెపు బిక్షపతి, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు స్వామి, ఉప సర్పంచ్ చిగురుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.